దశ-దిశ

దినఫలం

సెప్టెంబర్ 19, 2022

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆదాయంలో పెద్దగా పెరుగుదలేమీ ఉండదు. కానీ ఊహించని ఖర్చులు మీద పడతాయి. ఆరోగ్యం చాలావరకు మెరుగుపడుతుంది. వృత్తి ఉద్యోగ, వ్యాపారాల్లో విపరీతంగా ఒత్తిడి పెరుగుతుంది. విద్యార్థులు చక్కటి పురోగతి సాధిస్తారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది.  స్నేహితురాలితో షికార్లు చేస్తారు.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

ఆదాయం నిలకడగా ఉంటుంది. పొదుపు చేయడానికి ప్రయత్నం చేస్తారు. ఉద్యోగంలో సానుకూల మార్పు జరగవచ్చు. పెళ్లికి సంబంధించి శుభవార్త వింటారు. ఆరోగ్యం పరవాలేదు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. ధనలాభ సూచనలున్నాయి. విద్యార్థులకు కొద్దిగా అనుకూలంగా ఉంది. ప్రేమ వ్యవహారాల్లో ముందడుగు వేస్తారు.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ఆకస్మిక ధనలాభానికి అవకాశం ఉంది. అయితే అనవసర ఖర్చులతో ఇబ్బంది పడతారు. ఉద్యోగపరంగా బాగానే ఉంటుంది. పని ఒత్తిడి పెరుగుతుంది. పిల్లలలో చదువు పట్ల శ్రద్ధ కనిపిస్తుంది.  సన్నిహితులు అపార్థాలు చేసుకుంటారు. స్నేహితురాలి విషయంలో ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తారు. ఆరోగ్యం  జాగ్రత్త. డబ్బు ఇవ్వొద్దు, తీసుకోవద్దు.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయపరంగా సంతృప్తికరంగా ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని పనులు ఆలస్యం అవుతాయి. రాజకీయ, సామాజిక రంగంలోని వారికి సమయం అనుకూలంగా ఉంది. కుటుంబ సభ్యులు సహాయ సహకారాలు అందిస్తారు. విద్యార్థులకు బాగుంది. స్నేహితురాలితో కాలక్షేపంచేస్తారు. వ్యసనాలకు దూరంగా ఉండాలి.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

ఆదాయం కొద్దిగా పెరిగే సూచనలున్నాయి. డబ్బు ఇవ్వాల్సిన వాళ్లు వాయిదా వేస్తారు. మీ మాటకు బంధు మిత్రుల్లో విలువ పెరుగుతుంది. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. పెళ్లి ప్రయత్నాలు ఫలిస్తాయి. తగాదాలకు దూరంగా ఉండండి. విదేశాల్లో ఉన్న సంతానం నుంచి శుభవార్త వింటారు. ఆరోగ్యం జాగ్రత్త.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

ఆశించిన స్థాయిలో ఆదాయం కలిసి వస్తుంది. ఉద్యోగరీత్యా స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి ప్రయత్నాలకు అనుకూల సమయం. సామాజిక కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటారు. కొత్త స్నేహితులతో పరిచయాలేర్పడతాయి. బంధువులు ఇంటికి వచ్చే అవకాశం ఉంది. విద్యార్థులు పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

పూర్తి స్థాయిలో ఆదాయం చేతికి అందకపోవచ్చు. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఇరుగు పొరుగువారితో సమస్యలేర్పడతాయి. ఆరోగ్యం జాగ్రత్త. వ్యాపారులకు, ఐ.టి నిపుణులకు కలిసి వచ్చే సమయం ఇది. మంచి చోట పెళ్లి సంబంధం కుదురుతుంది. కామర్స్ విద్యార్థులు పురోగతి సాధిస్తారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం పరవాలేదు. కానీ, ఖర్చుల్ని అదుపు చేసుకోవాల్సి ఉంటుంది. తలపెట్టిన అతి ముఖ్యమైన పనులు సంతృప్తికరంగా పూర్తవుతాయి. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. విదేశాల నుంచి ఆశించిన సమాచారం అందుతుంది. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది. విద్యార్థులకు చాలా బాగుంది. ప్రేమ వ్యవహారాలు పరవాలేదు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. తలచిన పనులు నెరవేరతాయి. ఉద్యోగంలో ప్రమోషన్‌ను ఆశించవచ్చు. అన్నిటా విజయం లభిస్తుంది. విద్యార్థులు బాగా శ్రమ పడాల్సి ఉంటుంది. శుభవార్తలు వింటారు. పెళ్లి ప్రయత్నాలు ఫలవంతం అవుతాయి. ఆరోగ్యంజాగ్రత్త. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక చింతన ఏర్పడుతుంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

ఆదాయంలో పెరుగుదల ఏమీ ఉండదు కానీ ఖర్చులు మాత్రం పెరుగుతాయి. విద్యార్థులు విజయాలు సాధిస్తారు. ప్రశంసలు అందుకుంటారు. మధ్య మధ్య అనారోగ్యాలు తప్పకపోవచ్చు. కొంతవరకు శ్రమ మీద పనులు పూర్తవుతాయి. ఆరోగ్యం జాగ్రత్త. ఉద్యోగ వాతావరణం సానుకూలంగానే ఉంటుంది. స్నేహితురాలు ముఖం చాటేయవచ్చు.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఆదాయంలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చు. మంచి కంపెనీలో ఉద్యోగానికి ఆఫర్ అందుతుంది. వృత్తి ఉద్యోగాలలో రాణిస్తారు. ఎంతో శ్రమ మీద పనులు పూర్తి చేసుకుంటారు. విద్యార్థులు బాగా ఒత్తిడికి గురవుతారు. ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నవారికి అన్నివిధాలా బాగుంది. ప్రేమ వ్యవహారంలో బాణంలా ముందుకు దూసుకుపోతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆదాయంలో ఆశించిన పెరుగుదల ఉంటుంది. ఆకస్మిక ధనలాభ సూచనలున్నాయి. ఉద్యోగంలో అధి కారుల ప్రోత్సాహం లభిస్తుంది. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. విదేశాలలో ఉన్న సంతానం నుంచి శుభవార్తలు వింటారు. విద్యార్థులు పురోగతి సాధిస్తారు. ప్రేమ వ్యవహారం ఫలి స్తుంది. ఎవరినీ గుడ్డిగా నమ్మవద్దు.